క్లుప్తంగా

పరామర్శ



నర్సంపేట: పట్టణానికి చెందిన ప్రభుత్వ పీఈటీ గండి నర్సయ్య సతీమణి సంధ్యారాణి గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందింది. కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, పట్టణ ఉపాధ్యక్షుడు సాంబయ్య ఉన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నెక్కొండ: గుట్టుచప్పుడు కాకుండా కొందరు వ్యక్తులు రహస్యప్రదేశంలో పేకాట ఆడుతున్నట్లు అందించిన సమాచారం మేరకు పోలీసులు దాడులు జరిపారు. ఎస్సై జానీపాష తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని సాయిరెడ్డిపల్లి శివారులో పేకాట స్థావరంపై శుక్రవారం పోలీసులు దాడి చేశారు. మండల కేంద్రానికి చెందిన కక్కెర్ల శ్రీధర్, కొడారి అశోక్, సోమ సతీష్, దొంగల అశోక్‌లతో పాటు పత్తిపాక జీపీకి చెందిన లావుడ్యా రమేష్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 49,970లతోపాటు ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి, కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు. నిషేధిత కార్యకలాపాలకు, చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై హెచ్చరించారు.

లారీ బోల్తా

ఖానాపురం : జాతీయ రహదారి పక్కన లారీ బోల్తాపడిన సంఘటన మండలంలోని ఐనపల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం..నర్సంపేట వైపు నుంచి మక్కజొన్నల లోడుతో మహబూబాబాద్ వైపు వెళ్తున్న లారీ ఐనపల్లిలో రోడ్డు పక్కకు దూసుకెళ్లి పశువుల ఎరువుతో ఉన్న గుంతలో కూరుకుపోయింది. బోల్తా పడిన సమీపంలోనే ఇండ్లు ఉండటంతో పెనుప్రమాదం తప్పింది. డ్రైవర్ నిద్రమత్తులో వాహనాన్ని నడపడమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.

రాష్ట్రస్థాయికి హాసిని ఎంపిక



గీసుకొండ: గ్రేటర్ వరంగల్‌లోని 15వ డివిజన్ గొర్రెకుంట జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని (ఇటీవలే టెన్త్ పాస్) ఈ నెల 28 నుంచి హైదరాబాద్ జింఖానా మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన ట్లు హెచ్‌ఎం పోలెపాక అనిత, పీఈటీ జలగం రఘువీర్ తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో హాసిని ప్రతిభ కనబరిచి రాష్ట్రజట్టుకు ఎంపిక కావడంతో పలువురు అభినందించారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి



వర్ధన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లిలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మనిషికి ఎంతో ముఖ్యమైనది కళ్లు అని వాటిని ఎంతో ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆరెల్లి శ్రవంతి అంజన్‌రావు, ఎంపీటీసీ సీనపెల్లి రజిత, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



నర్సంపేట రూరల్ : తెలంగాణ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కార్మిక సంఘం రాష్ట్ర జేఏసీ బాధ్యులు అడ్డూరి రాజు అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని మహేశ్వరంలో పంచాయతీ కార్యదర్శి కల్పనకు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు నాంపెల్లి శ్రీశైలం, పత్తెపు రాజు, సొరపు రాజు, బానోత్ రాజేందర్, కల్వచర్ల రమణ, పరుశురాములు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

● జెడ్పీటీసీ బానోతు సింగ్‌లాల్



సభలో మాట్లాడుతున్న విద్యాశాఖ నోడల్ అధికారి లింగారెడ్డి

పర్వతగిరి : అధికారులు సమన్వయంతో పని చేసి అభివృద్ధిని సాధించాలని జెడ్పీటీసీ బానోతు సింగ్‌లాల్ అన్నారు. మండలంలోని ఐకేపీ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ లూనావత్ కమలపంతులు అధ్యక్షతన నిర్వహించారు. ఏనుగల్లు శివారు తూర్పుతండాలో సవారికుంట సుందరీకరణ పనులు రెండేళ్ల నుంచి చేపడుతున్నారని, వారం రోజుల్లో పూర్తి చేయకుంటే ఐబీ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని జెడ్పీటీసీ ఏఈలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిసారి గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కావడం లేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుకొమ్ముతండాలో మిడిల్ పోల్స్ లేవని ప్రతి సమావేశంలో సభ దృష్టికి తీసుకెళ్లినా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని సర్పంచ్ దేశిరాం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో గాలివాన బీభత్సానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే నాలుగు రోజులైనా రావడం లేదని గోరుగుట్టతండా సర్పంచ్ తెలిపారు. కొంకపాక ఊరచెరువుకు హద్దులు ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ మోహన్‌రావు తహసీల్దార్ కోమి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల్లోని చెరువుల్లో అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వీఆర్‌ఏలను అప్రమత్తం చేయాలని సర్పంచ్‌లు రమేష్, వెంకన్న తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. పర్వతగిరిలో ఉన్న రేషన్‌షాపును దౌలత్‌నగర్ డీలర్ నిర్వహిస్తున్నాడని ఆ షాపును ఇక్కడే నిర్వహించాలని ఎంపీటీసీ మహేంద్ర కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు జరుగకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించి కాంటాలు నిర్వహించేలా చూడాలని ఎంపీటీసీ సభ దృష్టికి తీసుకెళ్లారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులకు సాకులు చెప్పి తాలు, తరుగు పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని సభ్యులు ధ్వజమెత్తారు. ఎంపీడీఓ సంతోష్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో అంబేడ్కర్ భవనం నిర్మించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

నర్సంపేట: పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డులోని సర్వే నంబర్ 121 ప్రభుత్వ భూమిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నూతన భవనాన్ని నిర్మించాలని దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్, ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. దళితరత్న, మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్ అధ్యక్షతన సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 3న చలో ప్రభుత్వ భూమిలో అంబేడ్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని ధర్మయుద్ధ మహాసభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 2010 సంవత్సరంలో 121 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేయగా అప్పటి జిల్లా కలెక్టర్ వాకాటి కరుణ సందర్శించి అది ప్రభుత్వ భూమిగా గుర్తించి రెవెన్యూ అధికారులతో హద్దు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కానీ ఆ భూమిని కొందరు ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జేఏసీ కో-కన్వీనర్లు గుంటి వీరప్రకాశ్, అందె రవి, బోయిని నారాయణ, జనగాం రమేష్, మునిగే యాకోబు, యాతంగి బాబు, ఇమ్మడి లల్లి, కుమ్మరికుంట్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించడమే లక్ష్యం



పాస్‌బుక్ ప్రింటర్‌ను ప్రారంభిస్తున్న శ్రీధర్‌రెడ్డి

ఖానాపురం : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఏపీజీవీబీ కృషి చేస్తుందని బ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బ్యాంక్‌మిత్ర పాయింట్ వద్ద ఏపీజీవీబీ ఆధ్వర్యంలో ఐఆర్‌ఐఎక్స్ సారథ్యంలో పాస్‌బుక్ ప్రింటర్ మిషన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. బ్యాంక్‌ల ద్వారా అందిస్తున్న రుణాలు, డిపాజిట్లు, ప్రధానమంత్రి ఇన్సూరెన్స్ పథకాలపై వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంక్ మిత్ర పాయింట్‌ల వద్ద గతంలో నగదు జమతో పాటు విత్‌డ్రాలు మాత్రమే చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. పాస్‌బుక్ అప్‌డేషన్ కోసం బ్యాంక్‌లకు వెళ్లకుండా మిత్రపాయింట్‌ల వద్దనే చేయించుకోవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, బ్రాంచీ మేనేజర్ రమేష్‌రెడ్డి, ఐఆర్‌ఐఎక్స్ ఇన్‌చార్జ్ శోభన్, బ్యాంక్ మిత్ర అనిత పాల్గొన్నారు.

మైలారంలో ధ్వజస్తంభ మహా కుంభాభిషేకం



రాయపర్తి: మండలంలోని మైలారంలో శుక్రవారం నుంచి జూన్ 1 వరకు నిర్వహించే ధ్వజస్తంభ మహాప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సీతారామచంద్ర, లక్ష్మణ సమేత భక్తాంజనేయ, శ్రీగణేష, వైనతేయ, శ్రీరుద్ర నందీశ్వర, నవగ్రహ, పాండురంగ, పునప్రతిష్ఠ, శిలా ధ్వజస్తంభ, మహాప్రతిష్ఠ మహాకుంభాభిషేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మహాకుంభాభిషేక మహోత్సవంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతి యాదవరెడ్డి, ఎంపీటీసీ గాడిపెల్లి యాకయ్య, ఉపసర్పంచ్ బాద సారయ్య, పర్పాటి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఓటర్లను తొలగించాలి



అఖిలపక్షం సమావేశంలో పాల్గొన్న నాయకులు

నర్సంపేట రూరల్ : నకిలీ ఓటర్లను తొలగించి 18 ఏళ్లు దాటిన యువతను ఓటర్లుగా నమోదు చేయాలని కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండగా తహసీల్దార్ కార్యాలయంలో అఖిల పక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు వేముల సారంగం మాట్లాడుతూ గత ఎన్నికల్లో నకిలీ ఓటర్లు ఓ ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి నమోదు చేసుకున్నారన్నారు. అలాంటివి విచారణ జరిపించి తొలగించాలన్నారు.

4న కొత్తగూడెంలో సీపీఐ ప్రజాగర్జన



ప్రజాగర్జన సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖిలా వరంగల్: జూన్ 4న కొత్తగూడెంలో లక్ష మందితో సీపీఐ ప్రజాగర్జన పేరిట బహిరంగ సభను నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి తెలిపారు. ఈమేరకు వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాషుమియాతో కలిసి ప్రజాగర్జన వాల్‌పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో సీపీఐ పోటీకి సిద్ధమవుతోందని స్పష్టం చేశారు. ఇంటింటికి సీపీఐ కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయని వివరించారు. బహిరంగ సభకు వరంగల్ నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలించనున్నామని చెప్పారు. కార్యక్రమంలో గన్నారపు రమేష్, ఎలేందర్, ల్యాదెల్ల శరత్, రవి, అక్బర్, చందు, యాకూబ్, రాజేందర్, యాకూబ్, రమేష్, నరేష్, కళాకారులు పాల్గొన్నారు.

నిర్వాహకులపై చర్య తీసుకోవాలి

పర్వతగిరి: తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న మండలంలోని కొంకపాకలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రైతులు తహసీల్దార్ కోమికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో 42 కిలోల 200 గ్రాముల తూకం నిర్వహించినప్పటికీ అట్టి బస్తాలను మిల్లు వద్దకు పంపించిన తర్వాత మళ్లీ తరుగు పేరుతో రెండు కిలోలు కట్ చేసి 38 కిలోలకే రైతుకు బిల్లు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అడిగితే మిల్లర్లు కట్ చేస్తే మేము ఏం చేయాలని అంటున్నారని విచారం వ్యక్తం చేశారు. రైతులు మధు, ఎండి.మైనుద్దీన్, రాజు, శంకరయ్య, వీరేందర్‌రావు, పాల్గొన్నారు.

ఇబ్బంది పెట్టకుండా ధాన్యం తరలించాలి



రైతులతో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

చెన్నారావుపేట: రైతులను ఇబ్బందులు పెట్టకుండా కాంటాలు నిర్వహించి ధాన్యం తరలించాలని బీజేపీ మండల ఇన్‌చార్జ్ గటిక అజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాల కోసం రైతులు ఎదురు చూస్తున్న కాంటాలు జరగడం లేదన్నారు. కాంటా జరిగిన ట్రాన్స్‌పోర్ట్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. మండల కన్వీనర్ శేఖర్, బీజేవైఎం అధ్యక్షుడు రాజు, మహేందర్, రాజుకుమార్, శ్రీనివాస్, మల్లయ్య, లక్ష్మీనర్సయ్య ఉన్నారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

మండల కేంద్రంలో సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సందర్శించారు. పార్టీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలోని ధాన్యంను వెంటనే కొనుగోలు చేసి తరలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, రమేష్‌యాదవ్, వర్కింగ్ ప్రసిడెంట్‌లు, సర్పంచ్‌లు సిద్దన రమేష్, తప్పెట రమేష్, పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



ఖానాపురం : గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ, యువకులు క్రీడల్లో రాణించాలని సర్పంచ్ గొర్రె కవితారవి అన్నారు. మండలంలోని అశోక్‌నగర్‌కు చెందిన క్రీడాకారులు సీఎం కప్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ద్వితీయస్థానం సాధించడంతో శుక్రవారం గ్రామంలో ప్రజాప్రతినిధులు అభినందించారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లేందుకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుదురుపాక రాములు, కార్యదర్శి అబేద, బీఆర్‌ఎస్ నాయకుడు రామసహాయం ఉపేందర్‌రెడ్డి, కోచ్ యాట రవి, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు బాబు, తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన భూమిని పరిరక్షించాలి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

నర్సంపేట : పట్టణంలోని పాకాల మహిళా బ్యాంకు దగ్గర ఎరుకల కాలనీ 204 సర్వే నంబర్‌లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్డీఓ శ్రీనివాసులుకు శుక్రవారం బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 204 సర్వే నంబర్‌లో 20 గుంటల ప్రభుత్వ భూమిని అధికార పార్టీ నాయకులు కబ్జా చేశారని ఆరోపించారు. తహసీల్దార్ ప్రభుత్వ భూమి అని నివేదిక ఇచ్చారన్నారు. అయినా ప్రభుత్వం నాటిని హద్దురాళ్లను తొలగించి మొరం పోసి ఆక్రమణ చేయడం జరుగుతుందన్నారు. ఏసీపీ, ఆర్డీఓ కార్యాలయం దగ్గరలోనే ఇంతటి దారుణం జరుగుతున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మల్యాల సాంబమూర్తి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గుంటి వీరప్రకాశ్, జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు దుగ్యాల సమ్మయ్య, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పెంచాల సతీష్, పట్టణ యువమోర్చా అధ్యక్షుడు గూడూరు సందీప్, ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



నర్సంపేట రూరల్ : ఆర్థికసాయం అందిస్తున్న మెపా బాధ్యులు

నర్సంపేట రూరల్: మండలంలోని రాజుపేటకు చెందిన మెండు శోభన్ ముదిరాజ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శోభన్‌కు ఇద్దరు పిల్లలు నిహారిక, నిరాజ్‌లు ఉన్నారు. విషయం తెలుసుకున్న తెలంగాణ ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.30వేలు సేకరించి శోభన్ భార్య పుష్పలత పేరుమీద పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దండు చిరంజీవి, శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు గోనెల భిక్షపతి, జిల్లా ఉపాధక్షులు పిట్టల కుమార్, కీసరి సాంబరాజు, రవి చంద్ర, పెండ్యాల కృష్ణ, శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.

రాయపర్తి: మండలంలోని మహబూబ్‌నగర్‌కు చెందిన ఎండీ.పర్వీన్‌బేగం తండ్రి మీరా హుస్సేన్ ఇటీవల మృతి చెందాడు. పర్వీన్‌బేగంతో చదివిన 1998–99 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు అంతా కలిసి రూ.10,500 ఆర్థికసాయంగా అందజేశారు. స్నేహితులు ప్రభాకర్, మహమ్మద్ రఫీ, రాజు, శివరాజు, శ్రీనివాస్, మహమ్మద్ మన్సూర్, మహమ్మద్ పాషా, రహీమున్నీసా, నుస్రత్‌జహాన్, రాజు, లింగయ్య, బాబు, బాబు అందజేశారు.

ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు



ఖానాపురం : రైతులు విక్రయిస్తున్న ధాన్యాన్ని మిల్లుల్లో దిగుమతి చేయించుకునే సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టనున్నట్లు ఎంపీపీ ప్రకాశ్‌రావు తెలిపారు. శుక్రవారం రైతుల వద్ద కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడానికి మండల కేంద్రంలో ప్రస్తుతం ఖాళీగా ఉంటున్న ప్రభుత్వ గోదాంను శ్రీనివాస రైస్‌మిల్‌కు ఎమ్మెల్యే పెద్ది ఆదేశాలతో కేటాయించారు. దీంతో బస్తాల దిగుమతిని ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ దిగుమతుల సమయంలో ఆలస్యం అవుతున్న నేపథ్యంలో గోదాంను కేటాయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడిద కుమార్, మాజీ సర్పంచ్ తక్కళ్లపల్లి రమేష్, రైస్‌మిల్ నిర్వాహకులు, బీఆర్‌ఎస్ నాయకులు, మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తున్న బీజేపీ



వర్ధన్నపేట : సమావేశంలో పాల్గొన్న బీజేపీ కార్యవర్గ సభ్యులు

వర్ధన్నపేట: రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బీజేపీ ఉద్యమించి పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్ అన్నారు. జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఆదేశాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలో బీజేపీ మండల కారవర్గ సమావేశం ఏర్పాటు చేయగా శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో పలు తీర్మాణాలు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు, రైతులపై నిర్లక్ష్య వైఖరి, నిరుద్యోగ యువతపై చిన్న చూపు, అన్ని రంగాల్లో విఫలమైన ప్రభుత్వ వైఖరిపై తీర్మాణాలు చేశారు. ఈ నెల 30 నుంచి జూన్ 30 వరకు మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రతి జిల్లాకు రాష్ట్ర శాఖ ఆదేశాలు ఇచ్చారన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చీటూరి రాజు, ఉపాధ్యక్షుడు ఎలమకంటి గిరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వర్‌రావు, కొండేటి సత్యం, ఐత రవికుమార్, బోయినపెల్లి దేవేందర్‌రావు, బాల్లె విక్రమ్, మల్లెపాక అనిల్, భూక్యా తేజ్యానాయక్, ప్రశాంత్, కొండేటి బాబు, దేవేందర్, బాస్కర్ పాల్గొన్నారు.

నెక్కొండ : ప్రజాసమస్యల పరిష్కారానికి ఉద్యమిద్దామని బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలనను గుర్తు చేస్తూ.. గడపగడపకు కేంద్ర సంక్షేమ పథకాలును తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కక్కెర్ల అనిల్‌కుమార్, మాజీ సర్పంచ్ పులి ప్రసాద్, నాయకులు గోపగాని శ్రీకాంత్, దేవన బోయి విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ: మహా సంపర్క్ అభియాన్‌ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్ అన్నారు. శుక్రవారం 16వ డివిజన్ ధర్మారంలో పార్టీ డివిజన్ నాయకుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోదాసి అశ్విని, జిల్లా కార్యాలయ కార్యదర్శి క్రాంతికుమార్, శ్రీనివాస్, రాజు, నాగరాజు, బండారి రాజు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కూలీలకు అవగాహన



సంగెం : నేటి సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను ధైర్యంగా అధిగమించాలని సఖి సోషల్ కౌన్సిలర్ నిర్మలాదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని కాపులకనిపర్తిలో ఉపాధిహామీ కూలీలకు పని వద్ద సఖి కేంద్రం మహిళలు బాలికల కోసం అందిస్తున్న సేవలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణ చట్టాలు, కౌన్సెలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, పోలీస్ సహాయం, న్యాయ సహాయం గురించి వివరించారు. మహిళ హెల్ప్‌లైన్ 181, 0870-2935014, చైల్డ్ లైన్ 1098 కాల్ చేసి సహాయం పొందవచ్చునన్నారు. 18 ఏళ్లలోపు బాలికలపై లైంగిక వేధింపులు పాల్పడితే వారిపై పోక్సో కేసు నమోదు చేసి శిక్షిస్తారన్నారు.

బైక్‌ను ఢీ కొట్టి ఆటో బోల్తా

వర్ధన్నపేట: ఎదురుగా వెళ్తున్న బైక్‌ను ఢీ కొట్టిన ఆటో బోల్తా పడడంతో పలువురికి గాయాలైన సంఘటన శుక్రవారం పట్టణ శివారులో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై ఆటో డీసీ తండా వైపు వెళ్తుండగా ఎదురుగా వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే సమయంలో ఎదురుగా వెళ్తున్న బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న వ్యక్తికి స్వల్ప గాయాలు కాగా ఆటోలో ప్రయాణిస్తున్న రాయపర్తి మండలం సన్నూరు శివారు తండాకు చెందిన భూక్యా లలిత, భూక్యా పద్మ, ఆటో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

చెన్నారావుపేట: ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ అన్నారు. మండలంలోని లింగాపురం అంగన్‌వాడీ సెంటర్‌లో మేరీలైఫ్–మేరా స్వచ్ఛ షహర్ కార్యక్రమాన్ని సర్పంచ్ తప్పెట రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీరు వృథా కాకుండా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలా లను పెంచుకోవాలన్నారు. పురుగుల మందులు లేకుండా పెరటి తోటల పెంపకంలో కూరగాయలు, పండ్లు పెంచుకోవాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



యాకయ్య



దేవపాల

నెక్కొండ: దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు సంఘి ఎలేందర్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవా రం జరిగిన కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దళితులు అన్ని రంగాల్లో రాణించేలా ఎదగాలన్నారు. కమిటీ నూతన అధ్యక్షుడిగా మైదం యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా కనుకుల దేవపాల, ఉపాధ్యక్షులుగా ముదుసు నర్సింహాస్వామి, సరిత, సహాయ కా ర్యదర్శులుగా ఉప్పలయ్య, బాగతి బిక్షపతి, ఆర్గనైజర్‌గా జమాండ్ల భూలక్ష్మి, కోశాధికారిగా ము దుసు పద్మ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.